


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 194 ఆదివారం 20-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## కొత్త టెక్నాలజీతో ఎస్ఎల్బీసీ సొరంగం పనుల పునరుద్ధరణ

ఏడాది వ్యవధిలో 4.8 కిలోమీటర్లు తవ్వాలి

జలాశయాల నుంచి ఆయకట్టుకు నీళ్లివ్వాలి

రెండు నెలల్లోపు పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలి: ఉత్తమ్



హైదరాబాద్, జూలై 19:
నూతన సాంకేతిక పరిజ్ఞానంతో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ (ఎస్ఎల్బీసీ) సొరంగం పనుల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. జాతీయ భౌగోళిక పరిశోధన సంస్థ (ఎన్జీఆర్ఐ), జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ)ల సహకారంతో 10 కిలోమీటర్ల సొరంగ మార్గం పనులను సత్వరంగా పూర్తి చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నియమించుకున్న ఆర్మీ మాజీ అధికారులు జనరల్ హర్పాల్‌సింగ్, కల్నల్ పరిక్షిత్ మెహ్రాల సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. శనివారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్బీసీ పునరుద్ధరణ పనులకు అసవరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఏడాది వ్యవధిలో 4.8 కిలోమీటర్ల మేర తవ్వం పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లో అవాంతరాలు ఎదురుకాకుండా ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తల సహకారంతో ఏరియల్ లైడార్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

# కులగణన డేటాతో సంక్షేమం

## అర్హులైన వారందరికీ పథకాలు ఇచ్చేందుకు వాడతాం

ఈ డేటా సామాజికంగా తెలంగాణ ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ రిపోర్టు

కులగణన అధ్యయన నివేదికపై సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన నిపుణుల కమిటీ

క్యాబినెట్‌లో చర్చించి ఈ నెలాఖరులో విడుదల.. ఆయా రంగాల్లో ప్రాతినిధ్యంపై మంత్రులకు ప్రజెంటేషన్

నివేదికలో 242 కులాల వెనుకబాటుతనంపై ర్యాంకింగ్!




**హైదరాబాద్, జూలై 19:** కులగణన వివరాలను అధ్యయనం చేసి స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది కేవలం గణాంక సమాచారం కాదని, సామాజికంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ చెకప్ నివేదిక అని వ్యాఖ్యానించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ నివేదిక ఉపయోగపడుతుందన్నారు. ఆయా వర్గాల స్థితిగతుల విషయంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలకు కారణాలను కూడా అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఆయన నిపుణుల కమిటీని కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కులగణన గణాంకాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ శనివారం 300 పేజీల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శనరెడ్డి, సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో భేటీ అయ్యారు. తెలంగాణ కులగణన సర్వే చరిత్రాత్మ కమని, ఇది దేశానికి మార్గదర్శి అవుతుందని కమిటీ కమిటీ అభిప్రాయపడింది. సర్వే శాస్త్రీయంగా, విశ్వసనీయంగా ఉందని పేర్కొంది. తమ అధ్యయన నివేదిక లోని అంశాలను కమిటీ సీఎంకు వివరించింది. విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఆయా వర్గాల ప్రాతినిధ్యాలు ఏ విధంగా ఉన్నాయన్న అంశంపై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. కమిటీ నివేదికను ఈ నెల 25 లేదా 26 తేదీల్లో జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ప్రజల కోసం విడుదల చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో కులగణన నిర్వహించా లని నిర్ణయం తీసుకుంది. ఏడాది వ్యవధిలో కార్యక్రమాన్ని పూర్తి చేసింది. వివరాలను అసెంబ్లీలో ఆమోదించిన తరువాత అందులోని గణాంకాల అధ్యయనం కోసం మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల కమిటీని వేసింది.

# బీ కేర్‌ఫుల్ కొడకా...

- శత్రువుతో కోట్లాడేవాన్ని, కడుపులో కత్తులు పెట్టుకొని కోట్లాడే సంస్కృతి మాకు లేదు
- ఎంపీ ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు



మేడ్చల్ మల్కాజిగిరి, జులై 19
ఈటల రాజేందర్ తన నివాసంలో కలిసిన హుజురాబాద్ బీజేపీ నేతలు, కార్యకర్తల తో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సముద్రం తుఫాను వచ్చే ముందు ప్రశాంతంగా ఉంటుంది, మౌనంగా ఉండే వాన్ని బలహీనునిగా చూడవద్దు. పిచ్చి వేషాలు వేస్తే నష్టం ఎవరికో మీకు తెలుస్తుంది. నా జోలికి రావద్దు, అడ్డు రావద్దు. శామీర్ పేట భారతీయ జనతా పార్టీ అడ్డా. ఇక్కడ ఎంపీనీ నేను. మోడీ గారు మొదట ప్రచారం చేసిన గడ్డ ఇది. పార్టీకి ఊపిరి పోసే గడ్డ. రేపటి గెలుపుకు సంకేతం ఇచ్చే అడ్డా. ఎవడో సైకో, శాడిస్ట్ ఏదో పెడుతున్నారు.. వాడు ఎవడు, ఏ పార్టీ వాడు, ఎవరి అండతో సోషల్ మీడియాలో పెడుతున్నారు. బీ కేర్ఫుల్ కొడక. శత్రువుతో కోట్లాడేవాన్ని. కడుపులో కత్తులు పెట్టుకొని కోట్లాడే సంస్థతి మాకు లేదన్నారు. గ్రామంలో క్రెడిబులిటీ ఉన్న లీడర్ లేకపోతే పార్టీ బ్రతకదు అని నమ్మిన వాన్ని నేను. ఈ దేశానికి మోడీ గారే దిక్కు అని ఎందుకు అంటున్నారు.. ఆయన ప్రజల హృదయాలు గెలుచుకున్నారు కాబట్టి అంటున్నారు. వ్యక్తి ఎదగకుండా... గ్లామర్ లేకుండా పార్టీలు ఎదగవు. నాయకుడు అంటే మానవ సంబంధాలతో ఉండాలి. మానవ సంబంధాలు మీకేం తెలుసు. మీద మీద ఉండే డ్రామా కంపెనీ కాదు మేము.గుర్తించి టికెట్ ఇస్తే సరే.. లేదంటే వార్డు మెంబర్ నుండి సర్పంచ్.. ఎంపీటీసీ నుండి ఎంపీపీ వరకు, జడ్పీటీసీ నుండి జెడ్పీ చైర్మన్ వరకు అన్నీ ప్రజల ఆశీర్వదించి గెలిపిస్తారు అనే నమ్మకం ఉంది. హుజురాబాద్ అంటే నా కుటుంబం. నాయకుడు ప్రజలు కుటుంబంలాగ కల్చర్ మనది. సోషల్ మీడియా నమ్ముకొని, అబద్దాల పునాదుల మీద బ్రతికే కుట్రలు కుతంత్రాల మీద కొంతమంది బ్రతుకుతున్నారు. నాది స్ట్రెయిట్ ఫైట్, స్ట్రీట్ ఫైట్ ఉండదు. ధీరుడుతో కోట్లాడతాం.. కుట్రదారులతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రపతి సందేహాలపై 22న సుప్రీం విచారణ

- బిల్లుల ఆమోదంపై కోర్టులు గడువు విధించవచ్చా?
- రాష్ట్రపతి సంధించిన 14 ప్రశ్నలపై విచారణ - బిల్లుల ఆమోదానికి గడువు అంశంలో
- రాష్ట్రపతి సందేహాలపై - 22న సుప్రీంకోర్టు విచారణ



న్యూఢిల్లీ, జూలై 19: అసెంబ్లీలు తీర్మానించిన బిల్లులను నిర్ణీత వ్యవధిలో ఆమోదించాలంటూ కోర్టులు రాష్ట్రపతికి గడువు విధించగలవా? అన్న సందేహాలపై సుప్రీంకోర్టు ఈ నెల 22న విచారణ జరపనుంది. ఇందుకోసం అయిదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటయింది. ఈ ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ పి.ఎస. నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లు సభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను ఆయా రాష్ట్రాల గవర్నర్లు ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపినప్పుడు వాటిపై మూడు నెలల్లోగా నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉందని ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. తమిళనాడు గవర్నర్ బిల్లులను ఆమోదించకుండా తొక్కిపెడుతున్నారన్న ఆరోపణలపై దాఖలైన కేసులో ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఈ విధంగా గడువు వి?ధించగలవా అన్న సమస్య తలెత్తింది. దాంతో రాష్ట్రపతి ముర్ము రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) ప్రకారం ఈ సందేహాలు తీర్చాలని కోరుతూ సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. జులై 22న పంపిన 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్'లో 14 కీలకమైన ప్రశ్నలను ప్రస్తావించి అభిప్రాయాలు చెప్పాలని కోరారు. వీటిపైనే సుప్రీంకోర్టు విచారణ జరపనుంది.

## మరాఠీ రాకపోతే చెంపదెబ్బలే : రాజ్ ఠాక్రే



**ముంబై, జూలై 19:** తమ రాష్ట్రంలో ఉంటూ మరాఠీ భాష రాని స్థానికేతరులకు మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ ఠాక్రే తాజాగా మరో వార్నింగ్ ఇచ్చారు. మరాఠీని అర్థం చేసుకోలేని వాళ్లకు గట్టి చెంపదెబ్బ తప్పదన్నారు. నేరుగా చెవిలో మాట్లాడినా మరాఠీని అర్థం చేసుకోలేకపోతే ఆ చెవి కిందే చెంప చెళ్లుమంటుందని ఆయన అన్నారు. ఇటీవల ముంబైలో మరాఠీ మాట్లాడని ఓ వ్యాపారస్తుడిపై తమ పార్టీ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆయన సమర్థించారు. మీరా భయందర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ "ఆ వ్యాపారస్తుడి వైఖరి కారణంగానే అతడిపై దాడి జరిగింది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ రెండో నోటీసు



హైదరాబాద్, జూలై 19: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు శనివారం రెండో నోటీసు జారీ చేశారు. వారం రోజుల్లో ఆయనకు అనుకూల మైన సమయంలో సిట్ విచారణకు హాజరుకావాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. విచారణకు వచ్చే తేదీ, సమయాన్ని దర్యాప్తు అధికారికి ముందు తెలియజేయాలని నోటీసులో సూచించారు. ఈ నెల 14న జారీ చేసిన నోటీసులో రెండు రోజుల్లో విచారణకు రావాలని సిట్ అధికారులు ప్రవీణ్ కుమార్‌ను కోరారు. అయితే సిట్ నోటీసు విషయాన్ని ఆయ న తన 'ఎక్స్' ఖాతా ద్వారా అందరికి తెలిపినప్ప టికీ విచారణకు మాత్రం హాజరుకాలేదు. ఈ క్రమంలో ఆయనకు రెండో నోటీసు జారీ అయింది.

# భారత్ పాక్ ఘర్షణలో 5 యుద్ధ విమానాలు కూలిపోయాయి

## మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, జూలై 19: పహల్గాం ఉగ్రదాడి తర్వాత 'ఆపరేషన్ సిందూర్'తో భారత్.. దానికి ప్రతీకారంగా పాకిస్థాన్ చేసిన దాడుల్లో 5యుద్ధ విమానాలు కూలిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన జోక్యంతోనే ఇరుదేశాల మధ్య వివాదం సమసిందని పునరుద్ఘాటించారు. ట్రంప్ జోక్యం వార్తలను భారత్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే! అయితే, తానే యుద్ధాన్ని ఆపానని, గడిచిన ఆర్నెల్లలో ఎన్నో ఘర్షణలను అడ్డుకున్నట్లు ట్రంప్ తాజాగా మళ్లీ ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూలినట్లు చెబుతున్న ఐదు యుద్ధ విమానాలు ఏ దేశానికి చెందినవనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. శుక్రవారం రాత్రి ట్రంప్ తన అధికారిక నివాసం(వైట్‌హౌస)లో రిపబ్లికన్ సెనేటర్లకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "భారత్-పాక్ ఘర్షణలో 4-5 యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఐదు అని నాకు గుర్తుంది. అవి రెండూ(భారత్, పాక్) అణ్వాయుధ దేశాలు. పరిస్థితి జటిలంగా మారుతుండడంతో మేం వాణిజ్యం ద్వారా సమస్యను పరిష్కరించాం" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. దీనిపై ప్రధాని మోదీ పార్లమెంట్ సాక్షిగా స్పష్టతనివ్వాలని డిమాండ్ చేసింది. "మోదీజీ.. ఆ ఐదు విమానాల సంగతేంటి?" అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "పార్లమెంట్ సమావేశాలకు రెండ్రోజుల ముందు.. మళ్లీ ట్రంప్ మిసైల్ పేలింది. ట్రంప్ ఈ అంశంపై మాట్లాడడం ఇది 24వ సారి" అని జైరామ్ అన్నారు.

## ఓఆర్ఆర్ వెలుపలకు కాలుష్య కారక పరిశ్రమలు

హౌసింగ్ బోర్డు ఇళ్ల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి: భట్టి

**హైదరాబాద్, జూలై 19:** ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలన్నింటినీ ఓఆర్ఆర్ వెలుపలకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం శనివారం సచివాలయంలో జరిగింది. కమిటీ సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధివిధానాలు, తరలింపు క్యాలండర్‌ను రూపొందించాలని సూచించారు. తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలోని రాజీవ్ స్వగృహ ఇళ్లు, హౌసింగ్ బోర్డు ఆధీనంలోని ఖాళీ స్థలాల విక్రయాలను మంత్రులు సమీక్షించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అధికారులకు మంత్రులు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే.. దేశ దిశను మార్చనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## గద్దెలు మార్చకుండానే ఆధునికీకరణ

హైదరాబాద్,జూలై 19



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల గద్దెల మార్పు లేకుండానే ఆలయ పరిసరాల ఆధునికీకరణ పనులు చేపడతామని మంత్రి సీతక్క తెలిపారు. పూజారుల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆధునికతతో పాటు ఆదివాసి సంప్రదాయాలను గౌరవించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. అన్ని మార్గాల్లో ఆదివాసీ పోరాట యోధుల విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు.

# నూతన ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలి సమయం, ఇల్లందు.జులై, 19.**
ఎమ్మెల్యే ఆదేశానుసారం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కొమరారం గ్రామంలో విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఏ ఎం సి చైర్మెన్ ఇల్లందు మార్కెట్ లో రైతుల రద్ధి ద్రుష్ట్యా నూతన విక్రయ కేంద్రాలకు గౌరవ ఎమ్మెల్యే గారు శ్రీకారం.ఇల్లందు ప్రాంత రైతులకు సరిపడే యురియా అందుబాటులో ఉంది రైతులు అధైర్య పడాల్సిన పని లేదు-వ్యవసాయ శాఖ అధికారులు. కొమరారం ,మర్రి గూడెం, పొలారం ,పొచారం ,బోయితండా, మాణిక్యారం, మామిడి గూడెం గ్రామ రైతులకు యురియా విక్రయిం చనున్న వ్యవసాశాఖ అధికారులు.రాజకీయంగా కనుమరుగు అయ్యే బిఆర్ఎస్ పార్టీ వారి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు-బానోత్ రాంబాబు .రాజకీయ పబ్బం గడుపుకోవ డానికి,రైతులను పావుల్లా వాడుకుందాం అని చుస్తున్నారు.మీ పాలన లో రైతుల గురించి పట్టించుకోక పోవడం వలనే మీ ఓటమి కి ప్రధాన కారణం అని గుర్తుంచు కోవాలి.ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య రైతులకు ఇచ్చిన మాట నిరవేరుస్తూ నేడు కొమరారం గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఎరువుల విక్రయ కేంద్రాలకు శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా వారి ఆదేశానుసారం నూతన ఎరువుల విక్రయ కేంద్రాన్ని వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించిన ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఈ కార్యక్రమంలో ఇల్లందు సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ,డైరెక్టర్లు కిన్నెర నర్సయ్య,రమేష్, నిర్మల, బండారి వెంకన్న,ఆత్మ కమిటి డైరెక్టర్స్,పుప్పాల ఉపేందర్,మచ్చా రమేష్, డి సి సి డైరెక్టర్ జగం కోటయ్య,నాయకులు చెన్నూరి క్రిష్ణ,చెన్నూరి శ్రీను,ధారవత్ చంద్ర శేఖర్ వ్యవసాయ శాఖ అధికారులు డి ఈ ఓ .బాబు రావు, ఏ డి ఈ. లాల్ చంద్, ఏవో సతీష్, తదితరులు పాల్గోన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూలై 19**
హనుమకొండ ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అన్నారు.ఈ రోజు హనుమకొండ రాంనగర్‌లోని తన నివాసంలో మంత్రి కొండా సురేఖ ప్రజల వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటుట్కన ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతగా బాగాలేని పరిస్థితుల్లోనూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోందని ఆమె వివరించారు.గత పాలకుల పదేళ్ల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని ఆరోపించిన మంత్రి, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరుగుతోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల కలలు నిజమవుతాయని, వ్యవసాయం, విద్య, వైద్యం రంగాల్లో ప్రభుత్వం



అమలు చేస్తున్న పథకాలే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.వరంగల్ తూర్పు ప్రజలకెప్పుడూ అండగా నిలిచే విధంగా తాము, తన భర్త కొండా మురళి నిరంతరం ప్రజల మధ్య ఉంటామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# సినీనటి నిధి అగర్వాల్ ప్రారంభించిన గోయాజ్ లగ్జరీ సిల్వర్ జ్యూవెలరీ షోరూం



**తొలి సమయం వరంగల్ జూలై 19**
హనుమకొండ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ప్రఖ్యాత వెండి ఆభరణాల సంస్థ గోయాజ్ లగ్జరీ సిల్వర్ జ్యూవెలరీ ఇప్పుడు హనుమకొండలోకి అడుగుపెట్టింది. నైమ్ నగర్‌లోని ప్రెసిడెంట్ దాబా బిల్డింగ్ లో గోయాజ్ వారి 13వ బ్రాంచ్‌ను ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, "ఇక్కడి కలెక్షన్స్ చాలా అందంగా ఉన్నాయి. యువతీ యువకులకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని నా నమ్మకం. పవన్ కళ్యాణ్ గారితో 'హరి హర వీరమల్లు' సినిమాలో నటించటం నా అదృష్టం. ఆ చిత్రం జూలై 24న విడుదల కానుంది," అని వెల్లడించారు.అలాగే, వరంగల్ నగరంపై తనకున్న అభిమానాన్ని కూడా వ్యక్తపరిచారు .ఆఫర్లు అద్భుతం:షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా జూలై 19 నుంచి ఆగస్టు 03 వరకు వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లు:?1,00,000 విలువైన వెండి ఆభరణాలు కొనుగోలు చేస్తే ?50,000 విలువైన డైమండ్ నెక్లెస్ %౨% చెవిపోగులు ఉచితం.?50,000 విలువైన వెండి ఆభరణాలకు ?25,000 విలువైన టెంపుల్ గోల్డు ఉచితం.?25,000 విలువైన కొనుగోలుపై ?12,500 విలువైన గుండు మల్లా ఉచితం .సంబంధిత వ్యాఖ్యలు:గోయాజ్ నిర్వాహకులు రవితేజ వేములూరి మరియు ప్రియాంక వేములూరి మాట్లాడుతూ, "మా వద్ద ఉండే ప్రతి ఆభరణం 92.5 హాల్మార్క్‌తో కూడినది. అలాగే 22 క్యారెట్ల గోల్డ్ ప్లేటెడ్. 50,000కి పైగా ప్రత్యేకమైన డిజైన్లను వినియోగదారులు 55% రిటర్న్ విలువతో జీవితకాల మార్పిడి గ్యారెంటీతో పొందవచ్చు," అన్నారు.అంతేగాక, ఫ్రీ పాన్ ఇండియా డెలివరీతో పాటు, గ్లోబల్ షిప్పింగ్ మరియు వీడియో కాలింగ్ ద్వారా షాపింగ్ చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది అన్నారు.

# హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## హాస్టల్ లో వసతులను పరిశీలించిన కలెక్టర్

**తొలి సమయం వరంగల్ జూలై 19**
హనుమకొండ హనుమకొండ పలివేల్పుల రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల వరంగల్ వెస్ట్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఐదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులతో మాట్లాడారు. వెల్ నెస్ సెంటర్ తో పాటు కిచెన్, డైనింగ్ హాలును పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిలువ చేసిన బియ్యం, కూరగాయలు, ఇతర వంట పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట చేస్తున్న కార్మికులతోనూ కలెక్టర్ మాట్లాడారు. టాయిలెట్స్ బ్లాక్ తో పాటు పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు. ప్రొవిజన్స్ ఎక్కడి నుంచి వస్తాయని, ఎలా ఇండెంట్ నమోదు చేస్తారని కలెక్టర్ ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థినులకు ఏ విధంగా ఉపయోగపడు తుందని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. హాస్టల్ లో ఏర్పాటుచేసిన ఫోన్ సౌకర్యాన్న గురించి అడిగి తెలుసుకున్నారు.కొత్తగా ఐదో తరగతిలో చేరిన విద్యార్థినుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ లోని సౌకర్యాలు, సదుపాయాలను గురించి ప్రిన్సిపల్ సుభాషిణి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పుష్పుల్ రైలు పునఃప్రారంభానికి వినతి

## కేంద్ర మంత్రులను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు

## ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**తొలి సమయం కాజీపేట జూలై 19**
వరంగల్ రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు నడిచే పుష్పుల్ రైలును తిరిగి ప్రారంభించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ రోజూాజీపేటలో, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రూ.800 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను పరిశీలించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వరంగల్ జిల్లాకు వచ్చారు.ఈ సందర్భంగా ఈ ఇద్దరు కేంద్ర మంత్రులను కలిసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పుష్పుల్ రైలు పునఃప్రారంభం ద్వారా వరంగల్ %-% హైదరాబాద్ మధ్య ప్రయాణిస్తున్న సాధారణ ప్రజానికానికి ప్రయాణ సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. విపరీతంగా పెరిగిన ప్రయాణదూరం, ఖర్చు నేపథ్యంలో పుష్పుల్ రైలు మళ్లీ ప్రారంభం అయితే ప్రయాణికులకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు

## ఇల్లందు పిఏసిఎస్ ఎరువుల గోదాము వద్ద

# రైతులతో కలిసి బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

### మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, దిండిగల రాజేందర్.



**తొలి సమయం, ఇల్లందు.జులై, 19.**
ఇల్లందు వ్యవసాయ మార్కెట్లో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ , ధర్నాలోపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డిండిగల రాజేందర్, బిఆర్ఎస్ శ్రేణులు రైతులు పాల్గొన్నారు.హరిప్రియ నాయక్ మాట్లాడుతూ..జిల్లాలో రెవిన్యూ మంత్రి తో పాటు ఇద్దరు మంత్రులు ఉన్న జిల్లాలోని ఈ పరిస్థితి ఉంటే రాష్ట్ర మొత్తం ఎట్లా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వంలో దగబడ్డ రైతులు యూరియా అందియ్యలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆమె అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారులకు రైతులకు సకాలంలో యూరియా అందించాలని వినతి పత్రం రైతుల తరఫున

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కాన్పు

**తొలి సమయం, ఇల్లందు.జులై, 19.**



మొదటి కాన్పు లో ఆపరేషన్ అయిన గర్భిణి మహిళా కి నార్మల్ డెలివరీ చేసిన సిబ్బంది.కరకగూడెం మండలం మద్దెలగూడెం కి చెందిన చీమల లావణ్య ప్రసవం కోసం పుట్టినిల్లు ఇల్లందు మండలం సుదిమల్ల కి వచ్చి నొప్పులతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో లో ఈ రోజు ఉదయం పది గంటలకు చేరారు. ఆమెను పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నార్మల్ డెలివరీ చేసి పండంటి మగ బిడ్డ కి పురుడు పోశారు . అయితే మొదటి కాన్పు ఆపరేషన్ కాగా రెండో కాన్పు నార్మల్ డెలివరీ అవడం పట్ల అందుకు వైద్యులు,వైద్య సిబ్బంది చొరవ చూపడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.సాధారణంగా మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండోవ కాన్పు కూడా ఆపరేషన్ చేస్తారు కానీ ఇల్లందు సిబ్బంది మొదటి కాన్పు ఆపరేషన్ అయినా కూడా రెండో కాన్పు సుఖప్రసవం / నార్మల్ డెలివరీ చేసి తమ సత్తా చాటారు. నిబద్ధత తో చొరవ తీసుకుని నార్మల్ డెలివరీ కి కృషి చేసిన డాక్టర్ ప్రియాంక , నర్సింగ్ ఆఫీసర్ అనూష ని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు అభినందించారు .

# సీఎం సహాయ నిధి

## తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్య నిధి



**తొలి సమయం పెబ్బేరు**
%జవీ=ఖీ% చెక్కలను పంపిణీ చేసినడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి
పెబ్బేరు పట్టణ మండల సంబంధించిన సీఎం సహాయ నిధి కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారిని సంప్రదించగా వారి ప్రత్యేక చొరవతో బాధితులందరికీ సీఎం సహాయనిది చెక్కులను వారికి అందించడం జరిగింది. వారి ఆదేశాల మేరకు ఈరోజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి గారికి 16000/- రూ రాంపురం గ్రామానికి చెందిన ఇద్దరి బాధితులకు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్, ఈశ్వర్ రెడ్డి ఎల్ల స్వామి నాయుడు, పరమేశు, క్రాంతి, కురుమూర్తి,ముకుందం గౌడ్, గోవిందు, రాముడు, శివరామరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తొలి సమయం వరంగల్ జూలై 19**
హనుమకొండ కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను పరిశీలించేందుకు కాజీపేట కు వచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ నుండి ప్రత్యేక రైలులో కాజీపేట రైల్వే స్టేషన్ కు చేరుకున్న కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్

**మొక్కలు పెంచండి కాలుష్యాన్ని నివారించండి - ముఖ్య అతిథిగా పాల్గొన్న అగ్రికల్చర్ ఏఓ నర్మదా**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 19**
భద్రాద్రి కొత్తగూడెం శ్రీ చైతన్య పాఠశాల %ఎ%1 మెయిన్ బ్రాంచ్ నందు జరిగిన స్మార్ట్ లివింగ్ గ్రీన్ ఇండియా ప్రోగ్రాం ను పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన



అగ్రికల్చర్ ఏవో నర్మదా ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రీన్ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం అనేది పర్యావరణాన్ని పరిరక్షించడం వనరులను సమర్ధవంతంగా ఉపయోగించటం అని జీవవైవిధ్యం పెంచడం వ్యర్ధాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి పెడుతుంది అని సేవ్ ట్రీ సేవ్ ది వాటర్ మొక్కలు పెంచడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం చాలా ఆనందంగా ఉంది పిల్లలకు రేపటి భవిష్యత్ తరాలలో జీవన విధానాలు ఇలాంటి కార్యక్రమాల వలన మెరుగుపరుచు కుంటారు అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్ అనిల్, డీన్ రామబ్రహ్మం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పెద్దవంగర మండలంలో ప్రభుత్వ భవనాలకు నిధుల మంజూరు చేయాలి అని వినతి పత్రం

**అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రి సీతక్కను కోరారు.**

**తొలి సమయం పెద్ద వంగర జూలై 19**
పెద్దవంగర మండలంలో నిర్మాణంలో ఉన్న ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయ భవనాలు తుది దశకు చేరుకున్నప్పటికీ నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సంబంధిత భవనాల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ని నేడు హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసారు..ఎమ్మెల్యే మాట్లాడుతూ .పెద్దవంగర మండలంలో ప్రభుత్వ సేవల బలపరిచే క్రమంలో ఈ భవనాలు పూర్తి కావడం ఎంతో అవసరం. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించాలంటే ఆధునిక భవన సదుపాయాలు తప్పనిసరి. ఇటీవలి కాలంలో భవన నిర్మాణం నిలిచిపోవడంతో అధికారులు కూడ ఇబ్బం



దులు ఎదుర్కొం టున్నారు అని అన్నారు..మంత్రి సీతక్క ఈ వినతిని సాను కూలంగా పరిశీలిస్తూ, సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

# పాలకుర్తి నియోజకవర్గానికి నీటి విడుదలపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విజ్ఞప్తి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొలి సమయం తొర్రూరు జూలై19**
పాలకుర్తి నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి సమస్యలు ఎదురవుతున్న రైతులకు తక్షణ సాయంగా నీటిని విడుదల చేయాలని కోరుతూ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి ని ఈ రోజు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా కలుసుకున్నారు..ఈ సందర ్భంగా మంత్రి అధ్యక్షతన నీటిపా రుదల శాఖ ఉన్నతా ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాలకుర్తి నియోజక ్వర్గంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తక్షణ నీటి విడుదల అత్యవసరమని పేర్కొన్నారు..అదేవిధంగా, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలోని వేలాది ఎకరాల పొలాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, రైతులకు గొప్ప మద్దతు లభిస్తుందని వెల్లడించారు ..ఈ అభ్యర్థనలపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉన్నతాధికా రులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన నీటి విడుదలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే చెన్నూరు రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు..ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే స్పందనను రైతులు అభినందిస్తున్నారు..

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

**దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం పల్లా వేణు మాధవరెడ్డి.**

**తొలి సమయం దంతాలపల్లి జూలై 19**
టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చింతల సురేష్ మానస ఆర్థిక సహకారంతో వాల్య తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, నోట్ బుక్స్, పంపిణీ మరియు అతిథి భోజనం.ఈ రోజు దంతాలపల్లి మండలం వాల్య తండా ప్రాథమిక పాఠశాలలో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పి లక్ష్మీ నరసింహారావు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు 6000 విలువగల టై , బెల్టు, నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ గారి ఆర్థిక సహకారంతో టై, బెల్ట్, నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. అటు తర్వాత విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. టీచర్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని, విద్యార్థులకు సామాగ్రి అందించిన చింతల సురేష్ మానసని అభినందించడం జరిగింది . పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్ బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని అన్నారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియాంక మాట్లాడుతూ




టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా పాఠశాల విద్యార్థులకు టై బెల్టు నోటుబుక్స్ అతిథి భోజనం అందించడం అభినందనీయమని టీచర్స్ క్లబ్ కి ధన్యవాదాలు తెలిపారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చింతల మానస మాట్లాడుతూ తన పుట్టినరోజు విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ రాయపెల్లి యాకయ్య, బిరుశెట్టి గూడెం ప్రధానోపాధ్యాయులు డి నగేష్, ఉపాధ్యాయులు బి.విజయ్, అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# దోమల నివారణకి పిచికారి

**తొలి సమయం దంతాలపల్లి జూలై 2025:**
దంతాలపల్లి మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాల వలన ,కాలువల వెంబడి మొలిచిన పిచ్చి మొక్కలు ,గడ్డి మరియు వీధుల వెంట పేరుకుపోయిన పెంటకుప్పల పైన మొలిచిన పిచ్చి మొక్కల పైన కూడా దోమల నివారణకై, దంతాలపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గడ్డి మందుతో పిచికారి చేశారు, ఇట్టి సందర్భంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏసబోయిన వెంకన్న మాట్లాడుతూ గ్రామ పరిరక్షణ దోమల నివారణ ,ప్రజల ఆరోగ్యాలపై , తగినసూచనలు చేస్తూ, ప్రజలు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించినట్లయితే దోమల నివారణలో వాళ్ళ వంతు సహకారం అందించినట్లే ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ-రాజేందర్ రెడ్డి



**తొలి సమయం పెద్ద వంగర జులై 19**
పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ నారబోయిన బిక్షపతి ఇటీవలే మరణించగా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయ్యడం జరిగిందిగజ్జి సాలమ్మ ఇటీవలె మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఆవుల ఐలయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఎండీ లాల్ మదర్ ఇటీవల మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయ్యడం జరిగింది..ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పెద్దవంగర మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, %చీంబఱ% నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

**పిల్లలతో కలిసి భోజనం చేసి**

**సమస్యల పై సమాలోచన**

**ప్రభుత్వ కల్పించిన డైట్ మెనూ ప్రకారం సుచి శుభ్రమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి సమయం మహబూబాబాద్ జూలై 19 :**



కురవి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, తనిఖీ అనంతరం పిల్లలతో భోజనం చేస్తూ సమస్యలపై మాట్లాడారు ఈ సందర్భంగా అనేక విషయాలు సూచించారు. ప్రభుత్వం కల్పించిన డేట్ మెనూ ప్రకారం సూచి శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు, వసతి గృహంలోని పరిసరాలను నిత్యం సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు, పిల్లల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు, వినూత్నమైన డిజిటల్, ఏఐ ద్వారా ప్రతి సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో అభ్యసన సామర్ధ్యాలు సాధించేలా అర్థవంతంగా బోధన చేయాలినీ తెలిపారు, కలెక్టర్ వెంట స్థానిక తాసిల్దార్ విజయ, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా కామ్రేడ్ భరత్ 25 వ వర్ధంతి భారీ బహిరంగ సభ

**దేశంలో పేదరికం, అంతరాలు, ఆర్థిక అసమానతలు ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుంది**

**అరుణోదయ సాంస్కృతిక సమైక్య చైర్మన్ విమలక్క**

**ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపాలి - నకిరేకల్ శాసనసభ్యులు వేముల విరేశం**

**భారత్ జ్ఞాపకాలు తల్చుకొని సభలో కన్నీరు పెట్టిన విమలక్క**

**తొలిసమయం కొత్తగూడ జులై 19**



దేశంలో పేదరికం, అంతరాలు, ఆర్థిక అసమానతలు ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని అరుణోదయ సాంస్కృతిక సమైక్య చైర్మన్ విమలక్క అన్నారు.కొత్తగూడ మండలం ఎంచగూడెం గ్రామంలో నిర్వహించిన కామ్రేడ్ భరత్ 25 వ వర్ధంతి సభను వారి కుమారులు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ను ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం లోముఖ్య అతిథులుగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల విరేశం అరుణోదయ సాంస్కృతిక సమైక్య చైర్మన్ విమలక్క, విప్లవ ఉద్యమ నాయకులు పాల్గొని ముందుగా భరత్ స్తూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విమలక్క,నకిరేకల్ శాసనసభ్యులు వేముల విరేశం మాట్లాడుతూ...ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో మావోయిస్టులే లక్ష్యంగా కొనసాగుతున్న హత్యాకాండను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే ఆపాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం పోరాట స్ఫూర్తితో పౌరహక్కులు, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఢిల్లీలో పోరాటం చేయాలని పిలుపునిస్తూ వినతులు, విజ్ఞప్తులతో కేంద్రం దిగిరాదనీ, బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని మనిషి జీవించే హక్కును, ప్రశ్నించేతత్వాన్ని, ప్రశ్నించే గొంతుకను లేకుండా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని విమలక్క, వేముల వీరేశం లు అన్నారు.అనంతరం విమలక్క భారత్ జ్ఞాపకాలు తల్చుకొని కన్నీరు పెట్టారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య రామ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కె వేణు యాదవ్,కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇడంపాక శ్రీశైలం విప్లవ ఉద్యమ నాయకులు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అంగనవాడి విద్యార్థులకు పలకల వితరణ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంజులై 19**

పట్టణంలోని ఏఎంసీ కాలనీ అంగనవాడి కేంద్రంలోని చిన్నారులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు అందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కోసం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా పట్టణంలోనే అంగనవాడి కేంద్రాలలో చిన్నారులకు పలకల తో పాటు మిఠాయిలు ఆట వస్తువులు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలను సైతం సందర్శించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కోసం అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయంతో పాటు వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు నిత్యవసర వస్తువులను అందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఏఐవైఎఫ్ లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ ఎన్నిక



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 19**

లక్ష్మీదేవిపల్లి మండలం లక్ష్మీదేవిపల్లి సిపిఐ 4వ మండల మహాసభ మండలంలోని హమాలి కాలనీ నందు శుక్రవారం జరిగింది. ఈ మహాసభలో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులుగా లగడపాటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి ప్రసాదరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా జర్పులహరి, బానోత్ పరశురాం, సహాయ కార్యదర్శిలుగా లావుడియా రాము, తేలూరి నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదములు తెలిపారు. ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పై ఉద్యమాలు చేసి పరిష్కారం దిశగా పనిచేస్తామని తెలిపారు.

## పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ॊ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 19**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్,పాల్వంచ సీఐ సతీష్,అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి ,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.

## బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో బోనాల పండుగ సంబురాలు.

**తొలి సమయం పెబ్బేరు**



ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా శనివారం పాఠశాలలో బోనాల పండుగ సంబురాలు నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబెంచేలా బోనాలను అలంకరించి గ్రామదేవతలకు సమర్పించారు.అదేవిధంగా పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నృత్యాలు చేసి బోనాల పండుగ సందడి చేశారు.కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# హైకోర్టు తీర్పుపై నాయి బ్రాహ్మణుల ఆందోళన



**తొలి సమయం వరంగల్ జూలై 19**

హైకోర్టు 14 జూలై 2025న ఇచ్చిన తీర్పులో సెలూన్ షాపులు ఏ కులస్తులైనా నిర్వహిం చవచ్చన్న వ్యాఖ్యలపై వరంగల్ నాయి బ్రాహ్మణ సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో నగర అధ్యక్షుడు కస్తూరి సతీష్ పిలుపుమేరకు, పోచం మైదాన్‌లోని గ్రామర్ జోన్ సెలూన్‌లో అన్ని ఏరియా కమిటీలు, సభ్యులు అత్యవసరంగా సమావేశమయ్యారు.వీరందరూ మాట్లాడుతూ “నాయి బ్రాహ్మణ వృత్తి అనాదిగా మాతో మమేకమై ఉన్నది.ఇది కేవలం ఉపాధి కాదు, మానవ జీవితంతో మిళితమైన ఒక సేవా వృత్తి. పుట్టుక నుంచి మరణం వరకు జరిగే మైలపోలు, దశదినకర్మలు, గోర్లు వంటి సంప్రదాయ కార్యక్రమాల్లో మేము ప్రధాన పాత్ర పోషిస్తున్నాము.దీనిపై ఇతర కులాల ప్రవేశం వృత్తిని మాత్రమే కాదు, సంప్రదాయాన్ని కూడా నాశనం చేస్తుంది” అని అభిప్రాయపడ్డారు.తీర్పును గౌరవిస్తున్నామన్నా,దాని వల్ల తమ వృత్తి ప్రమాదంలో పడుతోందని వారు వాపోయారు. సమస్య పరిష్కారం కాకపోతే, భవిష్యత్తులో తమ సేవలను నిలిపివేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు మొగిలిచర్ల సతీష్ కువర్, వెలకంటి కన్నయ్య, మేడిపల్లి దశరథం, సందేటి వేణు, కోడెపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం

### రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.ॊ

తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 19

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్‌ల ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు . ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు.జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనది. ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు.అలాగే, వ్యవసాయం వ్యర్థం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక



దిగుబడులు సాధించాలన్నారు .జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియ జేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు,సిబ్బంది ప్రభాకర్, ఆనంద ్,సుమన్,కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ,శ్రీనివాస్ మరియు మహిళా రేడియో జాకీ లు పాల్గొన్నారు

# జూలై 23న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

### వామపక్ష విద్యార్థి సంఘాలుॊ- (పీడీఎస్యూ,ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ, ఏఐఎస్ ఎఫ్, పీడీఎస్యూ)



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 19**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అభిమన్యు, పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి ప్రణయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్ ప్రకటించారు. కొత్తగూడెం పట్టణం కార్యాలయం లో శనివారం పి డి యస్ యూ ఆధ్వర్యంలో పి డి యస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ నరేందర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయిమే,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని,విద్యాశాఖ మంత్రిని తక్షణమే నిుమించాలని,ఖాళీగా ఉన్న టీచర్,%వీజూా ,ఱజూా% పోస్టులను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తో ఉందని తెలిపారు.పెండింగ్ స్కాలర్ షిప్ ల జాప్యం తో పాటు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించ కుండా నిధులు కేటాయించ కుండా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యకుండా విద్యార్థుల జీవితాలతోప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు.విద్యార్థులకు %=ఙ% లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.బంద్ విజయవంతానికి విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని వారు కోరారు.ఈ సమావేశంలో పి డి యస్ యూ నాయకులు మహేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్,సంజయ్ పి డి యస్ యూ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

**-అధికార పార్టీ ముసుగులో మట్టి తరలింపు,**

**- చోద్యం చూస్తున్న మైనింగ్,రెవెన్యూ శాఖ అధికారులు,**



**తోలి సమయం, ఇల్లందు.జూలై, 19.**

ఇల్లందు మండలం సి.ఎస్.పి గ్రామపంచాయతీ పోలంపల్లి పరిధిలో మైనింగ్, రెవెన్యూ శాఖ పర్మిషన్లు లేకుండా ఓ గుట్ట ను అక్రమంగా తవ్వేస్తూ అధికార పార్టీ ముసుగులో అక్రమ మట్టి దందా జోరుగా నిర్వహిస్తున్నారు అంటూ స్థానికులు పేర్కొన్నారు.ఎవరైనా స్థానికులు ప్రశ్నిస్తే ఇందిరమ్మ ఇళ్ల కు అని సాకు చెబుతు రెండు ఎకరాల మేర గుట్టను మింగేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లను అడ్డుపెట్టుకొని జెసిబి లతో గుట్టను తవ్వేస్తూ టిప్పర్లతో తోలిస్తూ ఒక్కో టిప్పర్ కు 4000/- నుండి 5000/-రూ వరకు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇల్లందు పట్టణ చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ కోట్లు కొల్లగొడుతున్న ఓ పార్టీ నేతకు మట్టి దందా నిత్య కృత్యంలాతయారైంది అంటు న్నారు. మట్టి దందాపై కొరడా జులిపించాల్సిన మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు చోద్యం చూస్తూ జి హుజూర్ అంటూ మట్టి దళారులకు అడుగులకు మడుగులోత్తే విధంగా ౣ వాదనలు అనేకం.ఆ గుట్ట చుట్టుపక్క గ్రామాలలో ఉన్న మూగజీవాలకు ఎండాకాలం వస్తే ఆ గుట్టనే అవాసంగా మార్చుకున్న జీవులకు నిలువ నీడ లేకుండా చేస్తూ మట్టి తరలింపుతో చెట్లు పోవడంతో పర్యావరణానికి ముప్పుగా మారుతుండటమే కాక. అధికార పార్టీ నేత స్వలాభం కోసం చివరికి గుట్టలు మాయమయ్యే పరిస్థితి నెలకొంది అంటున్నారు.గత ప్రభుత్వ పాలనలో మట్టిని మాత్రమే తరలించేవారు కానీ. ఈ ప్రభుత్వ పాలనలో గుట్టలను సైతం మింగేస్తూ గత ప్రభుత్వానికి మేము ఏమాత్రం తీసిపోలేం అన్న సందంగా తయారైన పరిస్థితి ఇల్లందులో నెలకొంది. ఈ మట్టి బకాసురులను ఇలానే వదిలేస్తే రాబోవు రోజుల్లో గుట్టలు సైతం కనుమరుగయ్యే పరిస్థితి ఉందని జిల్లా అధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# రాజస్థాన్, గుజరాత్ వ్యాపారుల హవా..!

**మన డబ్బంతా రాజస్థాన్, గుజరాత్ కి తరలింపు..**
**ఒక వైపు మాల్స్ - మరో వైపు రాజస్తానీలు..**
**కుదేలైవుతున్న స్థానిక వ్యాపారులు..**
**గుమస్తాగిరి దక్కని లోకల్ యూత్...**
**రాజస్థాన్ దుకాణాలు వద్దు - మన దుకాణాలే ముద్దు...**




**నల్గొండ, జులై 19**

తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో మేధావులు లాటి దెబ్బలు, తూటాలు తిని ఎందరో మహానుభావులు బలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నము. తెలంగాణ వస్తే వాణిజ్య వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందుతాయని.మన బతుకులు మారుతాయని అనుకుంటే...ఒకరు పోతే ఇంకొకరు అన్నట్టుగా.. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మొత్తం మార్వాడి వ్యాపారస్తుల చేతిలో కీలుబొమ్మగా మారింది అనడంలో సందేహించాల్సిన అవసరం లేదు... వీరి వల్ల స్థానికుల వ్యాపారులపై ఎంతో ప్రభావం పడి ఎందరో వ్యాపారస్తులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పూర్వంలో ఈస్ట్ ఇండియా కంపెనీ మాదిరిగా ఇంగ్లీష్ వారు చింతపండు అమ్మడానికి వచ్చి మన దేశంలో పాతుకుపోయి భారతదేశాన్ని వారి ఆధీనంలో తీసుకొని రాజ్యమేలిన సంగతి అందరికీ తెలిసిందే..నార్త్ వాళ్ళ ఇక్కడికి వచ్చి పాతుకుపోకుండా చూడాల్సిన భాద్యత మన అందరిదీ. పచ్చని రాష్ట్రంలో గుజరాతీలు, రాజస్థానీలు వచ్చి ఇక్కడ ఉన్న వ్యాపారుల పొట్టకొడుతున్నారు. కళ్లు తెరవకపోతే పూర్తిగా నాశనమే. జరుగుతుందని కొందరు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు..నల్లగొండ జిల్లాలో ఎటుచూసినా రాజస్థాన్ వ్యాపారుల హవా కనిపిస్తుంది. స్వీట్ బండితో నల్గొండ లోకి రంగ ప్రవేశం చేశారు. నల్లగొండ లో ప్రధాన వ్యాపార కూడళ్లతో పాటు జిల్లా వ్యాప్తంగా దాదాపుగా అన్నీ మండల కేంద్రాల్లోనూ రెడీమేడ్, ఎలక్ట్రానిక్ షాప్స్, ప్లంబింగ్ షాప్స్, టీ షాప్స్, బైక్ మరియు ఆటో స్పేర్ షాప్స్, పెయింట్ షాప్స్, ఫాన్సీ షాప్స్, వుడ్ వర్క్ షాప్స్, మొబైల్ షాప్స్, గిఫ్ట్ షాప్స్, బెకెరీ షాప్స్, చాట్ బండి, స్వీట్ షాప్స్ పేపర్ అండ్ గ్లాస్ షాప్స్, గ్లాస్ వర్క్ షాప్స్ ఇలా అన్ని దుకాణాలు పెట్టారు. ఈ వ్యాపారాల్లో రెండు చేతులా సంపాదించారు. మన వ్యాపారులు నిద్ర పోతుండగా, రాజస్థానీలు మాత్రం తమ వ్యాపార సామ్రాజ్యన్ని విస్తరించారు.అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర వ్యాపారాలను శాసించే స్థాయికి చేరారు. ఇల్లు, వ్యాపారాలు 60 శాతం మించి వారు కైవసం చేసుకుంటున్నారు. మార్వాడి వ్యాపార రహస్యం ఏమిటంటే బడా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు అన్నీ కూడా మార్వాడి వాళ్ళవే. మార్వాడి వాళ్ళకి ఇచ్చిన రేటుకు మన వ్యాపారస్తులకు ఇవ్వనే ఇవ్వరు. దాదాపు అన్ని వ్యాపారాలలో వాళ్ళు పాతుకు పోయారు, వారి వల్ల స్థానిక వ్యాపారులకు ఆర్థికంగా దెబ్బతిన్నారు.నాసిరకం వస్తువులు అతి తక్కువ ధరకు ఇస్తున్నారు మరియు కంపెనీ ఐటమ్స్ అని చెప్పి డూప్లికేట్ ఐటమ్స్ తక్కువ ధరకు ఇస్తున్నారు.ఇలా కొనసాగితే కొన్నాళ్ళకు మార్వాడి సేట్ల దగ్గర బానిసలాగా బతికే రోజు దగ్గర్లోనే వస్తుంది..మన స్థానిక వ్యాపారస్తులు దగ్గర కొంటె వచ్చిన లాభం ఇక్కడే ఖర్చు చేస్తారు, రాజస్థాన్ వాళ్ళు అలా కాదు, ఇక్కడ సంపాదించి, ఇక్కడ డబ్బంతా వాళ్ళ వాళ్ళ ఊర్లకి తరలిస్తారు, ఇక్కడి డబ్బుతో వాళ్ళ ఊర్లు డవలప్ చేసుకుంటారు. ప్రతి ఐటెం నార్త్ లో తయారు చేస్తారు, వాళ్లకు హెూల్ సేల్ రేట్ చాలా తక్కువగా ఇస్తారు, అదే ఐటమ్స్ మన వ్యాపారస్తులకు ఎక్కువ రేట్ కి ఇస్తారు. రాజస్థాన్ వాళ్లకు ఇచ్చిన రేట్ కి మన వ్యాపారస్తులకు ఇవ్వరు. మన స్థానిక వ్యాపారస్తుల గురించి ఒక్కసారి ఆలోచిచండి అంటూ తెలంగాణ వ్యాపారస్తులు మండిపడుతున్నారు. స్థానిక వ్యాపారస్తులను బతికించాలని ఎన్నో విధాలుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన విఫలమవుతుండటంతో ఏమి చేయలేక వ్యాపారం జరుగక వ్యాపారం కోసం చేసిన అప్పులు కట్టుకోలేక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొంతమంది ఏమి అనలేక ఏమి చేయలేక ఆవేదనకు గురి అవుతున్నారు.ఎవరి ఇష్టం వాళ్ళది, ఎవరు ఎక్కడైనా కొనే స్వాతంత్రం ఉంది, కొనే ముందు ఒకసారి ఆలోచించండి అంటూ వ్యాపారస్తులు తెలంగాణ ప్రజలను కోరుకుంటున్నారు.వీరి ఆగడాలను గమనించిన స్థానిక వ్యాపారస్తులు యూనియన్లుగా ఏర్పడి స్థానిక వ్యాపారస్తులందరిది ఒకటే కులం. అనే నినాదంతో...మన "ఊరు - మన దుకాణం" సపోర్ట్ లోకల్ బిజినెస్ స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించండి, మన ఐఖ్యతను చాటుకుందాం మన జనం - మన బలం..అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. ప్రజలకు చైతన్యం కలిగేలా తస్మాత్ జాగ్రత్త. అంటూ తెలంగాణ వ్యాపారస్తులు ప్రజలకు హెచ్చరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసినట్టు మార్వాడీలపై ఉద్యమం చేయక తప్పదని స్థానిక వ్యాపార సంస్థలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలం క్రితం జిల్లా వ్యాప్తంగా లోకల్ నాయకులు కమిటీలు వేసుకొని అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకొని కొంత మేర అంతరాష్ట్ర వ్యాపారులపై పోరాటం చేసారు. అనంతరం మార్వాడి వ్యాపారులకు తలోగ్గి స్థానిక వ్యాపారస్తులకు తీవ్ర అన్యాయం చేసారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# నరేంద్రుని పాలనా శైలి మారేనా?

నరేంద్ర మోదీ పాలనా శైలిలో ప్రతీకాత్మక సంయమనం చోటుచేసుకోవాలని నేను ఆశిస్తున్నానుబీ పార్లమెంటులో చర్చలకు మరింత సమయాన్ని కేటాయించి అవి సమగ్రంగా జరిగేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షాల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్ల విధుల నిర్వహణ రాజ్యాంగబద్ధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రధాని మోదీతో సహ సీనియర్ మంత్రులు మన తోటి భారతీయ పౌరులు అయిన ముస్లింలను అనుక్షణం తెగనాడే అలవాటుకు స్వస్తి చెప్పి తీరాలి. సరిగ్గా ఏడాది క్రితం (జూలై 1, 2023) ఇదే కాలమ్‌లో భారత ప్రజాస్వామ్య నవీకరణ గురించి నా భావాలు, ఆలోచనలు, ఆకాంక్షల గురించి తెలియజేస్తూ తదుపరి (2024) సార్వత్రక ఎన్నికల విషయమై ఒక ఆశను వెల్లడించాను. 'ఏ ఒక్క పార్టీ లోక్‌సభలో మెజారిటీ సీట్లు పొంద కూడదు. ఏకైక పెద్ద పక్షంగా ఆవిర్భవించిన పార్టీకి సైతం కనీస మెజారిటీ (272) కంటే తక్కువ సీట్లు రావాలి'%-% నా యీ చిన్న ఆశ గురించి ఒకటి రెండు ఆసక్తికరమైన విషయాలను తెలియజేసేందుకు కుతూహలపడుతున్నాను.మన ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాభావికంగా నిరంకుశవాది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులకు ఇటువంటి ప్రవృత్తి ఉండడం ఎంతమాత్రం తగదు. సార్వత్రక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు గణనీయమైన మెజారిటీతో గెలుపొందడంతో ఆయనలో నియంతృత్వ ధోరణులు మరింతగా పెరిగాయి. 18వ లోక్‌సభలో ఏ పార్టీకి కనీస మెజారిటీ ఉండకూడదన్న ఆశ నెరవేరడమనేది జూలై 2023లోను, ఆ తరువాత అనేక నెలల తరబడి కూడా అసాధ్యంగా కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 'ఫారిన్ ఎఫైర్స్' అన్న జర్నల్‌లో ప్రధాని మోదీ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ రాసిన ఒక వ్యాసంలో 'మోదీని, ఆయన పార్టీ బీజేపీని అధికారం నుంచి దించివేసేందుకు ఇండియా కూటమి చాలా చాలా కష్టపడవలసి ఉన్నది. మహా అయితే పార్లమెంటులో వారి మెజారిటీని దెబ్బతీయడం మాత్రమే ప్రతిపక్ష కూటమి చేయగలుగుతుంది' అని వ్యాఖ్యానించాను.అదే నెలలో ఒక మిత్రుడు నాకు రాసిన ఒక లేఖలో 'బీజేపీని ప్రతిపక్షం దెబ్బతీయడమేకాదు, పార్లమెంటులో ఆ పార్టీ మెజారిటీని కూలదోస్తుంది' అని పేర్కొన్నాడు. జర్నలిస్టు అనీల్ మహేశ్వరి ఆ మిత్రుడు. ఉత్తర భారతావని రాజకీయాల గురించి బాగా లోతైన అవగాహన ఉన్న పాత్రికేయుడు. హిందీ రాష్ట్రాలలో దశాబ్దాలుగా పాత్రికేయుడుగా పనిచేసిన అనుభవంతో వర్తమాన భారత చరిత్రపై ఆయన పలు పుస్తకాలు రాశారు. 'ది పవర్ ఆఫ్ ది బ్యాలెట్' అన్న సుప్రసిద్ధ గ్రంథానికి ఆయన సహ రచయిత. 'మీ భయాలు నిరాధారమైనవి. వామపక్షాలు, ఉదారవాదులు సైతం వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో విఫలమవు తున్నారు. రాబోయే సార్వత్రక ఎన్నికలలో బీజేపీకి ఇంచుమించు 230 సీట్లు మత్రమే రావచ్చు' అని కూడా ఆయన పేర్కొన్నారు. మార్చి 18న నాకు పంపిన ఒక ఈ%-%మెయిల్‌లో మహేశ్వరి ఇలా పేర్కొన్నారు: 'బీజేపీకి 230 సీట్లు మాత్రమే రాగలవని మరో మారు చెప్పుతున్నాను. ఉత్తరప్రదేశ్‌లోని 80 సీట్లలో ఆ పార్టీకి 30 మాత్రమే దక్కుతాయి. ఓటర్లలో ఆ పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తి ఉన్నది%-% రాహుల్‌గాంధీ నాయకత్వ దక్షత పట్ల నాకు సందేహాలు ఉన్నప్పటికీ బీజేపీయేతర పార్టీ నాయకులలో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్న ఏకైక నేత ఆయనేనని చెప్పి తీరాలి'. సార్వత్రక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవడానికి నెల రోజులు ముందే అనీల్ మహేశ్వరి ఈ విషయాలను పేర్కొన్నారు. రెండు దశల పోలింగ్ పూర్తయిన తరువాత, బీజేపీ మంచి మెజారిటీతో మళ్లీ అధికారానికి వస్తుందని వివిధ ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడయిన విషయం పట్ల పలువురు వ్యాఖ్యాతలు సంశయాన్ని వ్యక్తం చేశారు. పోల్‌స్టర్స్ పూర్తిగా పొరపడ్డారని కూడా కొంతమంది స్పష్టంగా అభిప్రాయడ్డారు. దేశ వ్యాప్తంగా ప్రచలితంగా ఉన్న ఒక అభిప్రాయానికి విరుద్ధమైన అభిప్రాయాన్ని ఘంటాపథంగా వ్యక్తం చేసిన నిశిత పరిశీలకుడు అనీల్ మహేశ్వరి. బీజేపీకి మెజారిటీ రాదని ముందే గ్రహించిన ప్రతిభావంతుడు. ఆయన దూర దృష్టి బహుదా అభినందనీయమైనది. 1989%-%2014 సంవత్సరాల మధ్య పార్లమెంటులో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ లేదు. ఆ కాలంలో ఏడుగురు ప్రధానమంత్రులు అధికారంలో ఉన్నారు. వారిలో నలుగురు%-% వి.పి.సింగ్, చంద్రశేఖర్, దేవేగౌడ, ఐ.కె.గుజ్రాల్%-% ఒక్కొక్కరు రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలమే అధికారంలో ఉన్నారు. అదే కాలంలో కనీసం ముగ్గురు ప్రధానమంత్రులు%-% పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి, మన్మోహన్ సింగ్%-% కనీసం ఒక పర్యాయమైనా ఐదేళ్ల పాటు పూర్తిగా అధికారంలో ఉన్నారు. ఇప్పుడు మూడో పర్యాయం ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ ఈ విశిష్ట జాబితలో చోటు సాధించుకున్నారు లోక్‌సభలో తన పార్టీకి మెజారిటీ లేక పోయినప్పటికీ ఆయన ప్రధానమంత్రిగా ఉన్నారు. మోదీకి ముందు ప్రధానమంత్రిగా ఉన్నవారు ఆలనానుభవాలు, స్వభావ రీత్యా ఇతర పార్టీలతో సమన్వయ సహకారాలతో సమర్థ పాలననందించగలిగారు. వారికి పూర్తిగా భిన్నమైన పాలకుడు నరేంద్ర మోదీ. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి కాక పూర్వం ఇందిర, రాజీవ్ ప్రభుత్వాలలో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. వాజపేయి ప్రధానమంత్రి కాకపూర్వం మొరార్జీ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా ఉన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రికాకపూర్వం నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంవత్సరాల పాటు ఆరెస్సెస్ ప్రచారక్‌గా, బీజేపీ కార్యకర్తగా నరంద్ర మోదీ ఇతరులతో కలిసి, లేదా వారి నాయకత్వంలో పని చేసిన మాట నిజమే అయితే ఎన్నికల రాకీయాలలోకి ప్రవేశించిన నాటి నుంచీ ఆయన స్వతంత్రంగా ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రిగా గానీ, చివరకు ఎంపీ లేదా ఎమ్మెల్యేగా గానీ ఎన్నడూ ఆయన లేరు. 2001 నుంచి మోదీ ఒకే ఒక్క ధ్యేయంతో పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం లేదా దేశ ప్రధాన మంత్రి కావడమే ఆయన లక్ష్యంగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 23 సంవత్సరాల పాటు బిగ్‌బాస్, టాప్‌బాస్ లేదా సుప్రీంబాస్‌గా మాత్రమే ఆయనకు జీవితం తెలుసు.ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను నరేంద్ర మోదీ అవధులు లేని స్వీయ వ్యక్తి పూజను ప్రోత్సహించారు, పెంపొందించారు. తొలుత గుజరాత్‌ను, ఆ తరువాత దేశాన్ని మహా సంపద్వంతంగా తీర్చిదిద్దిన పాలకుడుగా, నాయకుడుగా తనను తాను దేశ ప్రజలకు, విశాల ప్రపంచానికి నిస్సంకోచంగా చాటుకున్నారు. ఇలా అధికారానికి వ్యక్తిత్వారోపణను మరింత ముమ్మరం చేసేందుకు గాంధీనగర్‌లోను, న్యూఢిల్లీలోను, తనకు ఎటువంటి మినహాయింపులు లేని విధేయత చూపాలని కేబినెట్ సహచరులను పురిగొల్పారు. మోదీ ఆశించిన విధంగానే వారూ ఆయన అధికారాన్ని సంపూర్ణంగా అంగీకరించారు. విధేయులు అయ్యారు. ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను తన ప్రభుత్వం ఎప్పుడు ఎక్కడ ఏ కొత్త ప్రాజెక్టును ప్రారంభించినా, దాని నిర్మాణాన్ని ముగించినా ఆ ఘనతను పూర్తిగా తనకే ఆపాదించుకోవడం ఆయనకు పరిపాటి అయింది.

## ఏడేళ్లు కాపురం చేసిన
# భార్యలకే ఆస్తిలో హక్కు

**విడిపోయిన దంపతుల పిల్లలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వాధీనం**




**తొలి సమయం దంతాలపల్లి జూలై 19 2025:** భారతదేశంలో పెరుగు తున్న విడాకులను దృష్టిలో పెట్టుకొని, వైవాహిక వివా దాల న్యాయ పరిష్కార వేదిక (MDLRF) కీలక సిఫార్సులు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత వైవాహిక వ్యవస్థ ఇప్పుడు పూర్తిగా అస్తవ్యస్తమైనదని, పెళ్లయిన ఏడాది కూడా గడవకముందే దాదాపు 70 శాతం పెళ్లిళ్లు విడాకులతో ముగుస్తున్నాయని వైవాహిక వివాదాల న్యాయ పరిష్కార వేదిక ఆవేదన వ్యక్తం చేసింది, కొంతమంది మహిళలు పెళ్లి పేరుతో భర్తల డబ్బు, ఆస్తులపై కన్నేసి, కనీసం సంవత్సరం కూడా గడవకముందే విడిపోయి, గృహింస చట్టాన్ని దుర్వినియోగం పరచి భరణం కొరకు బ్లాక్ మెయిల్ చేస్తూ భరణం కావాలి, భర్త ఆస్తులు కావాలి అంటూ కోర్టు మెట్లు ఎక్కుతున్నారంటూ ఆరోపించింది, ఈ నేపథ్యంలో, భర్తల హక్కులను రక్షించేందుకు కూడా ఐ పీసి 498%ూ% తరహాలో కొత్తగా 498 బి అనే నిబంధన చేర్చాలని, అలాగే కనీసం ఏడేళ్లు కాపురం చేసిన తర్వాతే భార్యకు భర్త నుండి మరణం పొందేలా అర్హత కల్పించాలని భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (%దీచీూ%) లో నిబంధన చేర్చాలని డిమాండ్ చేసింది. విడిపోయిన దంపతుల పిల్లలను రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వాలు స్వాధీనం చేసుకుని, తల్లిదండ్రులు ఇద్దరి నుంచి సమానంగా ఖర్చులు వసూలు చేసి, ఆ పిల్లల కొరకు ప్రత్యేక వసతులతో , ప్రత్యేక హాస్టల్లో ఏర్పాటు చేసి శ్రేయస్కరమైన విద్యా, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సూచించింది. తల్లిదండ్రుల ఆలన పాలనలలో ఎవరిది లోపించిన పిల్లలు ఈ సమాజంలో ఆత్మ న్యూనత భావంతో పెరుగుతారనీ, ఫలితంగా వారు మంద బుద్ధులుగానో, నేరస్తులు గానో తయారవుతారనీ "నేటి బాలలే రేపటి పౌరులనీ"పెద్దలు చెప్పిన మాటలు ప్రభుత్వాలు మర్చిపోవద్దు అని కేంద్ర ప్రభుత్వాన్ని సూచించింది. ఈ నిబంధనలు కొత్తగా తీసుకొచ్చిన చట్టాలలో చేర్చకపోతే అవి అసంబంధంగా మిగిలిపోతే అని హెచ్చరించింది. అంతేకాకుండా ఈ నిబంధనల ద్వారా వైవాహిక వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, విడాకుల సంఖ్య మరియు ఇతర వైవాహిక నేరాలు ఘన నియంగా తగ్గుతాయని సూచించింది.

# దోమల దాడి పరిరక్షణ లేని పల్లెలు

**చెత్తతో నిండిన వీధులు... నిలువ నీటితో నిండిన మురికి కాలువలు**



**తొలి సమయం దంతాలపల్లి జూలై 19 2025:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో దోమల దాడి ఉధృతం అవుతుంది. ముఖ్యంగా మహబూబాద్ జిల్లా లోని వివిధ మండలాల్లో, అనేక గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలు, తండాలు పరిస్థితి మరింత విషమంగా ఉంది, వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో వీధులు దుర్గంగా మారిపోతున్నాయి, మురికి కాలువల వద్ద నీరు నిలిచి, చెత్తాచెదారం కాలువలలో నిలిచిపోవడం వలన దోమలకు నిలయంగా స్వర్గధామంగా మారింది, దోమల నివారణ చర్యలు చేపట్టవలసిన స్థానిక పాలన వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. పంచాయతీల్లో బడ్జెట్ లేదు, సిబ్బంది లేదు, కార్యదర్శులు జాడే లేదు. దోమతెరలు లేవు, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన ప్రభుత్వ యంత్రాంగం స్పందించకుండా ఉండిపోయింది, గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులే లేరు. ఆసుపత్రిలు ఉన్న సేవలు, ఉన్న వైద్యసిబ్బంది పట్టణాల్లో పరిమితమైపోయారు. ఒకసారి ప్రభుత్వ అధికారులు గ్రామ గ్రామాల్లో పర్యటించి తండాలలో పర్యటించి వాస్తవాలు చూడాలి. హెల్త్ క్యాంపులు పెట్టాలి, పీహెచ్సీలను బలోపేతం చేయాలి, పంచాయతీల్లో పిచికారి చర్యలు చేపట్టారలి, గ్రామపంచాయతీల్లో సిబ్బంది కొరతను లేకుండా సిబ్బంది నియమకాలు తక్షణమే చేయాలి, అంటూ ప్రజలు కోరుతున్నారు, తెలంగాణలోని ప్రతి గ్రామాలు దండాలు ప్రజలు సమస్యల భారంతో మోగిలిపోతున్న రు, వెంటనే ప్రభుత్వం స్పందించకపోతే, ఈ దోమల దాడి మరిన్ని ప్రాణాలను బలి తీసుకోవడం ఖాయం, కావున మండల అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.